# తెండు పుకత్తె

శ్రీ దమా గోవిందరావు



సాయంత్రం నాలుగైంది. నేనూ గిరీశం కాస్త కాఫీ తీసుకొని అలా త్రిప్లికేన్ బీచికి వెళ్ళివద్దామని బయల్దేరాం.

అది "సూర్యభవన్"

"ఏయ్ అయ్యర్ రెండు సైరువడై" అనడం తరువాయి, ఆ కొంగముక్కు-అయ్యరు తోకలేని కోతిలా అటూఇటూ పరిగెడుతూ "యిరెండు సైరువడై" అంటూ భూమ్యాకాశాలు హడిలి ఎవరెస్టు శిఖరం వూడి క్రింద పడిపోయేట్టు ఓంట్రపెట్టి "యిందాంగో" అంటూ యెదట బెట్టాడు.

ఇంతలో "టేబిల్ క్లీన్" అన్నాడు వొకరు.

వెంటనే ఓ పదహారేండ్ల పడుచుపిల్ల-పాపం చాలీ చాలని పైట సవరించుకొంటూ వచ్చింది. షోడశకళలతో వెలిగే నిండుచంద్రుడు మేఘాలమాటున పడి సహజ కాంతిని యెలాగు కోల్పోవునో అలానే దరిద్ర దేవతచేత పీడింపబడుతున్న ఆమె మాసిన చింకిగుడ్డలు గట్టుకొని అ పడుచుపిల్ల బల్ల తుడుస్తూవుంది.

ఆమె శరీరసౌష్టవానికి ఆనందించాను. గమి చెడనీకుండా చిదిమితే పాలుకారే లేతచెక్కిళ్లు చూచి ముగ్ధుణ్ణయ్యాను. ఆ నొక్కు-నొక్కుల వేణీభరం ఆ కలువలాంటి కన్నులు, గులాబీ పుష్పాలాంటి పెదవులుచూచి తృప్తి పడ్డాను. ఆ పిల్ల పడే పాట్లను జూచి ఆ గుడ్డ తీసికొని నేనే టేబిల్ తుడుచుకొందామా అనుకొన్నాను. కాని, "పబ్లిక్ హోటల్" యెంతనైనా కొంత సంకోచము- ఆమెని చూచి నా మనసు అదొకమోస్తరు ఆవేదన—జాలి—పడింది.

"పిల్లా, నీ పేరేమిటి?" అన్నాను-చివరకి నోటివెంట మాటరాక.

"మీ కెందుకూ" అంది- వెండిగంటల గొంతుతో.

"అడిగితే తప్పా?—కోపమా?"

"నాపేరు గంగమ్మ" అని తనపని తాను చేసుకొ చరచర వెళ్లిపోయింది-మరొకబల్లను తుడవడానికి నా కళ్లల్లే నిల్చిపోయాయి. వేడి నిట్టూర్పులు వదిలాను. అంతరాత్మ అంది "ఆమె నీ ప్రి......"

రాత్రి పదయింది. అయ్యరు హోటలు కట్టే న్నాడు. నేను ప్రక్కనే వొక మంగలిషాపు అరుగుమీ కూర్చొని ఆమెకోసం యెదురుచూస్తున్నాను. పై రాగానే కాస్త పలుకరించి మాటాడుదామని వె వెర్రితలపులు. ఊహాతరంగాలు ఒకదానిమీద వొచ్చేస్తున్నాయ్, వేగమంటూ——— చెప్పలేను. అదీ నేనూ ఇద్దరమట...పూలతెప్పలు... పండువెన్నెల...జై: పరమేశ్వరా అంటూ...ఒహా లో ఒహారుండి....నందనవనం...సుందరవనం.....అ దాటి...యింకేమిటి యిదే ధోరణి!

హటాత్తుగా బల్ల చప్పుడైంది. కేకలువినబడ్డా నా పూలపల్లకీ గుభేలుమని పడిపోయింది. మహాసముద్రంలో. నేను తటాలున లేచి పరిగె హోటల్లోకి. తలుపు లోన గడియ—లోపలధ్వని... మోసం!...మోసం!......

తలుపుకు చెవి ఆనించి వింటొన్నాను. లో వాగ్వాదం!



"ఏయ్! పిల్లా, నామాట విను."

"ఏమిటీ వినేది?—"

"పూడుస్తువ్ సుమా!"

"ఇంతకంటేనా?"

సంగతంతా గ్రహించాను. "హోటల్ తలుపు ...ల్‌మని తన్నాను. ఆ రెక్క తలుపులు "ఢామ్మం"టూ ... పోయాయి. రివ్వుమంటూ పెనగులాడే ఆ ఇద్దరి ...క్కు వెళ్లాను. ఆ అయ్యారును ఒక తోపు త్రోశాను. ...య్యారు అట్లా పెనంమీద పడ్డాడు. "ఏయ్! అయ్యర్, ... రెండోసారి చేయివేశావంటే డొక్క చీరుస్తా ...త" అన్నాను. 'ఇంకపద' అన్నాను గంగమ్మతో.

అది చీకటి గాఢాంధకారం. కారుమబ్బులు నలువైపులా క్రమ్మాయి. నా ప్రేమపుష్పం ముందూ నేను వెనకా నడిచిపోతున్నాం.

"ఓయ్ పిల్లా!" అని పల్కరించేను.

"............"

నీకు పెళ్లయిందా?

పాపం! సిగ్గభినయించింది-"అయిందండీ మొన్ననే ఆయన నన్ను వదలేసి వెళ్లిపోయారు"

నా మనసులో వొక ఆవేదన. ఒక కలవరము---

"అయితే నీ కెవరన్నా ఉన్నారా?—తల్లీ దండ్రీ?"

"ఊఁహూ—మా అమ్మ ఒక్కతే"

"ఎక్కడానో"

"ఈ ఊళ్లో-కాదండి--చాలా దూరదేశం"

నేను యోచించా; సాహసించా. "ప్రోనీ నాదగ్గరుంటావా?"

నా వంక చూసింది. ఆ కోపపుకళ మాయమయింది. చిరునవ్వులు చిందులాడాయి పెదవులమీద. మాట్లాడలేదు. మౌనముచూచి అంగీకారసూచక మనుకొన్నా.

* * *

అది సాయంత్రం. చల్లని మందమారుతం వీస్తోంది. నా వెనకాలే వచ్చి కళ్లు మూసింది, నా ...అదే అదే... మా ఆవిడ.

'ఎవరు చెప్పుకోండి?' అంది—త్రాచు తీవ వంటికంఠంతో.

"నా రాజ్యం!"అన్నాను. నిజంగా లేకపోతే ఇంకెవ్వరు? ఇది కొత్తపేరు లెండి!

"కాదు" అంది-నా నుదురుమీద పెదవులు.

"నా స్వర్గం" అన్నాను.

"కాదు" అంది. ముఖం త్రిప్పుతూవుంది—లోలకులు కిలకిల మన్నాయి.

"సుశీల"

"ఊఁహూ"

"గంగమ్మ"

"అమ్మయ్యో!" కండ్లమీది చేతులు లాక్కొని గిఱుక్కున వెనక్కి-తిరిగింది చురచుర చూపుల్తో. నిగనిగలాడే ఆ జుట్టుముడీ దానిపై అర్ధచంద్రాకృతిగా ముడిచిన పూలూ, ఆ భుజాలపైకున్న సిల్కురవికా, ఆ చేతికి రిస్టువాచీ, ఆ గులాబీరంగుచీరె, ఆ కాళ్లకు లేవన్న బర్మా శాండలూ, నేను చూచి మురుస్తూవున్నా; కాని వొక భయం; వొక ప్రశ్న: నన్నుజూచి అవి వెక్కిరిస్తున్నాయా? ఇదివరకు తుడుపుకత్తె! ఇపుడు ఆమె నా వుంపుడుకత్తె! ఆమె ముఖంలో కోపం వుంది.

"రాజ్యం! పరిహాసాని కన్నాను, కోపమా?"

"ఏం పరిహాసం? వొళ్లుమండే ... మీరూనూ"

"ఇదిగో, ఇలారా! ఇటుచూడు" అంటూ చెయ్యి పట్టుకొన్నాను. ఆమె ... కన్నుల్లోంచి జలజలా

నీళ్లు రాలినై. నా చేయి విడలించుకొని చరచరా లోప లికి పోయింది.

*  *  *

కాలం మారింది; పరిస్థితులు మారినయి. పని పాటలు లేకుండ కూర్చుని తింటూవుంటే వందలు ఆగవు, వేలు ఆగవు. ఓరోజు బజారునుండి తిరిగివచ్చాను. అప్పు దొరకలేదు. నీరసం, శరీరాన్ని కుర్చీలో వాల్చాను. గిరీశం తయారయాడు.

"రావోయ్" అంటూ కుర్చీ చూపించాను.

"ఏమోయ్ ఉంపుడుకత్తె మళ్లీ తుడుపుకత్తెయిందే?" అన్నాడు వచ్చీ రావడంతోనే.

"ఆ ఏమిటీ? రాజ్యం! రాజ్యం!"

ఇంకెక్కడిరాజ్యం! మాటా లేదు మంచీ లేదు!

*  *  *

గంగమ్మ చరిత్ర తెలిసింది తరువాత. ఆమె ఈ హాయే అంత—పరువు మర్యాదలు త్యజించి పొట్టకోసం గంగమ్మ సౌందర్యాన్ని నడువీధినిపెట్టి అమ్మివేస్తుంది. స్నో పౌడర్లతో క్రీముల్తో పిన్నుల్తో—యిదివరకు తుడుపు గుడ్డతో అయ్యర్ హోటల్లో బల్ల యెలా తుడిచేదో అలాగే నా కొంపకూడా తుడిచివేసింది. గంగమ్మ తుడు పుకత్తె నామం సార్థకంచేసుకొంది.

"పాపం, విచారించకు మరి" అన్నాడు గిరీశం.

"నేను పలుకలేదు"

"పుర్రెలో పుట్టిన వెర్రి—అది—అంతే—" అన్నాడు గిరీశం.

"పాపం, దాని కర్మ" అన్నాను మెల్లిగా.


## టి. సి. యన్. గోల్డెన్ మెటల్ జ్యూయెలరీ మార్టు,






మా ఫ్యాక్టరీలో తయారుకాబడు యిమిటేషను బంగారు నగలు అసలు బంగారు నగలయొక్క అందమునకు, కాంతికి, తళుకుకు యేమాత్రము తీసిపోవు. మానగలు ఎల్లరను మెప్పింపగలవని దృఢముగ తెలుపగలము. మెప్పొందిన పనివారిచే తయారు చేయబడుచున్న యీ నగలు అందములోను, మన్నిక లోను మొదటిదిగా నిలుచును. అన్ని నగలకు గ్యారంటీ యియ్యబడును మా నగలయొక్క ప్రాశస్త్యము స్పష్టపడగలదు. ఒకసారి ఆర్డరిచ్చిన మీకే తెలియగలదు. కేటలాగుకు వ్రాయుడు.

| | | | | |
|---|---|---|---|---|
| గాజులు జత | పెద్దసైజు. | 3-0-0 | చిన్న సైజు. | 2-0-0 |
| గొలుసు పేటు 1-కి | ,, | 7-0-0 | ,, | 5-0-0 |
| వంకీ వడ్డాణము | ,, | 20-0-0 | ,, | 15-0 0 |

ప్రొప్రయిటరు:—టి. సి. నాగలింగప్ప అండ్ కో,

నెం. 280, వాల్టాక్సు రోడ్, పి. టి., మదరాసు.

ఏజెంట్లు:-పటేల్ స్టోర్సు, గవర్నరుపేట, బెజవాడ.

శుక్లస్టోర్సు, మెయిన్ రోడ్డు, శ్రీకాకుళం.